సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

ఆదిలాబాద్
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

బుధవారం 02 ఏప్రిల్ 2025 పేజీలు 04

☆ మంచిర్యాల ★ నిర్మల్ ☆ కొమురం భీం ఆసిఫాబాద్




# రేషన్ షాపులలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ





అదిలాబాద్‌లో సన్న బియ్యం పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆసిఫాబాద్‌లోని కాగజ్ నగర్‌లో సన్న బియ్యం పంపిణీని కార్యక్రమాన్ని జెసితో కలిసి ప్రారంభిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్



మంచిర్యాలలో సన్న బియ్యం పంపిణీని కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



నిర్మల్‌లో సన్న బియ్యం పంపిణీని కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్

**అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లబ్దిదారులకు రేషన్ షాపులలో మంగళవారం సన్నబియ్యం పంపిణీ చేపట్టారు. చుట్టారు. పేదవారి ఇంట పండుగ వాతావరణం ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. గతంలో దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేస్తే లబ్దిదారులు చేరాల్సిన బియ్యం కొందరు అక్రమార్కులు అక్రమ రవాణాకు పాల్పపడడంతో రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ మొదటి నుండి లబ్ది దారులకు సన్న బియ్యాన్ని పంనిణీ చేస్తున్నది. ఆదిలాబాద్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్‌లో అదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ కాగజ్ నగర్ జెసి శుక్లాతో, మంచిర్యాల జిల్లాలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, నిర్మల్ జిల్లాలో జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్‌లు బియ్య పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాజీవ్ యువ వికాసం..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సూర్య మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అవకాశం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఈ పథకం ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, అర్హులైన వారు ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 50 వేల రూపాయల లోపు రుణం 100 శాతం మాఫీ, 1 లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం రాయితీ, 1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు 70 శాతం రాయితీ లభిస్తుందని, రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణాల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. లే అవుట్ క్రమబద్ధీకరణలో భాగంగా ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లింపుదారులకు అవగాహన కల్పించి, సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రిమ్స్ లో అందుబాటులోకి వచ్చిన గ్యాస్ట్రో సేవలు

### - డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్

**అదిలాబాద్ ఏప్రిల్ 1, సూర్య మేజర్ న్యూస్**

రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గ్యాస్ట్రో ఎంట్రనాలజీ సేవలను మంగళవారం రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జయసింగ్ రాథోడ్, రిమ్స్ ఆస్పత్రి



సూపర్డెంట్లు డాక్టర్ అశోక్, డాక్టర్ సత్యనారాయణ ఆర్ ఎం ఓ, డాక్టర్ చంపత్ రావులో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్ మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రిలో ఇప్పటివరకు మూడు రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొత్తగా గ్యాస్ట్రో ఎంట్రనాలోజి సేవలు రీమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఇప్పటివరకు న్యూరో సర్జరీ, యూరాలజీ, క్యాన్సర్, పిల్లల సర్జరీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్, యవత్ మాల్ నాగపూర్ ఇతర ప్రాంతాలకు ప్రజలు వెళ్ళవలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అన్ని రకాల పరికరాలతో పాటు, పరీక్షలతో పాటు ఆపరేషన్లకు అవసరమయ్యే అన్ని రకాల మిషన్లు అందుబాటులో ఉన్నాయని డైరెక్టర్ తెలిపారు. ప్రతి మంగళవారం మరియు గురువారం రోజు గ్యాస్ట్రోకి సంబంధించిన వైద్యులు డాక్టర్ వివేక్ రాథోడ్ మంగళ మరియు గురువారలో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు.

## ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలి

### -డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 1, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల నియోజకవర్గం లో ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం



చేరాలి అని మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అన్నారు. స్థానిక శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని పాత మంచిర్యాల రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించామాని అన్నారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని, పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, పాత మంచిర్యాల ప్రజలు పాల్గొన్నారు.

అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి

# సన్న బియ్యం పంపిణీ

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండలంలో 3217005, 3217012 నంబర్లు గల చౌక ధరల దుకాణాలలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు తో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారి కడుపు నిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌక ధరల దుకాణాల నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సన్న బియ్యం పంపిణీ ద్వారా

# పేదలకు మరింత లాభం

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్ రేషన్ దుకాణంలో జిల్లా కలెక్టర్ పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు ఉంటాయని, వీటి ద్వారా రక్తహీనత, జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. రేషన్ బియ్యాన్ని ప్రజలు ఎవరు దళారులకు అమ్మవద్దని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్నబియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసిల్దార్ రాజు,పౌరసరఫరాల శాఖ అధికారులు,డీలర్ అసోసియేషన్ సభ్యులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



సన్నబియ్యంతో

# పేదవారి ఇంట ప్రతిరోజు పండగ

### - ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 01, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలోని పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేదవాడి ఇంత ప్రతిరోజు పండుగ వాతావరణం నెలకొల్పుతుందని ఆసిఫాబాద్



నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ పట్టణంలో 2401001, 2401006 నెంబర్లు గల చౌక ధరల దుకాణాలలో మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే తో కలిసి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హత గల ప్రతి పేదవాడి ఇంట్లో ప్రతిరోజు పండుగ వాతావరణం నెలకొల్పడంతో పాటు వారి కడుపు నిండా అన్నం పెడుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందని అన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని,6 గ్యారంటీ పథకాలతో మహిళలకు పెద్దపీట వేస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం, అర్హులైన పేదవారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని, అర్హులైన పేదవారి కడుపు నిండుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అధికార యంత్రాంగం తో కలిసి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపతహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 2, 3 తేదీలలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి, దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

### - జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎ. పురుషోత్తం

**మంచిర్యాల,ఏప్రిల్ 01,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మహనీయుల వర్ధంతి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎ. పురుషోత్తం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీ ఉదయం 11 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి, 3వ తేదీ ఉదయం 11 గంటలకు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సంఘ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

అర్హత గల ప్రతి పేదవారికి

# సన్న బియ్యం పంపిణీ

### - ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్

**కాగజ్‌నగర్,ఏప్రిల్ 01, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో అర్హత గల ప్రతి పేదవారికి సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని




కాగజ్ నగర్ పట్టణంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, తహసిల్దార్‌తో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ అర్హులైన పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రజా సంక్షేమంలో భాగంగా 6 గ్యారంటీ పథకాలతో మహిళలకు పెద్దపీట వేస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం, అర్హులైన పేదవారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అధికార యంత్రాంగం సమన్వయంతో జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 01, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని కృష్ణా కాలనీ 4 వార్డ్ రేషన్ షాప్ వద్ద మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించామారని, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని, పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని కాంగ్రెస్ నాయకులు, ప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామల, మాజీ కౌన్సిలర్ లక్ష్మి, ఎండి నసర్,మల్లేష్,రమేష్,ఎల్లయ్య, రాజేశ్వరి, రాకేష్, మల్లయ్య, ఎండి రహీం పాష, నరిమెట్ల శ్రీనివాస్, బోగే ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారాన్ని అందించాలనే సదుద్దేశంతోనే సన్న బియ్యం పథకానికి శ్రీకారం - ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**కడెం,ఏప్రిల్ 1, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని కన్నాపూర్ గ్రామంలోని చౌక ధరల దుకాణం - 1 లో తెల్ల రేషన్ కార్డు గల కుటుంబాలకు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం సన్న బియ్యం పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెల్ల రేషన్ కార్డు గల కుటుంబాలకు మంచి పౌష్టికమైన ఆహారాన్ని అందించాలనే సదుద్దేశంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూమన్న , ఆర్ఐ శారద , కాంగ్రెస్ జిల్లా నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి , మండల అధ్యక్షుల మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శంకర్, నాయకులు మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,రమేష్‌రావు, సత్యనారాయణ, చందశేఖర్,బొడ్డు గంగన్న,గంగారాం,సత్యం చారి,తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు సన్నబియ్యం పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి- తహసిల్దార్ మల్లేష్

**సోన్, ఏప్రిల్ 1 సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం తాసిల్దార్ మల్లేష్ బొప్పారం గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎనిమిది గ్రామాలలో గల రేషన్ షాపులలో సన్నబియ్యం పథకం ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో 17 రేషన్ షాపులు ఉన్నట్లు తెలిపారు. అందులోనుండి న్యూ వెల్మల్, బొప్పారం, లోకల్ వెల్మల్, పాక్ పట్ల 2, కద్తాల్ ,గంజాల్, సాకెర గ్రామాలలో సన్న బియ్యం రేషన్ డీలర్లే ప్రారంభించి పంపిణీ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు రేషన్ షాపుల నుండి సన్న బియ్యం పంపిణీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సరికెల గంగన్న, వెంకాయి శ్రీనివాసరెడ్డి, అంబేకర్ ప్రసాద్, మొహీనుద్దీన్, రేషన్ డీలర్ హన్మంత్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### నిర్బంధించిన సిపిఐ రైతు సంఘం నాయకులను

# వెంటనే విడుదల చేయాలి

**- హెచ్ సి యు భూములను యూనివర్సిటీ పేరుపైన రిజిస్ట్రేషన్ చేయాలి - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొండు భాణేష్**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 1, సూర్య మేజర్ న్యూస్:**

నిర్బంధించిన సిపిఐ రైతు సంఘం నాయకులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొండు భాణేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో భూములు ఉన్నప్పటికీ కేవలం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పైననే ముఖ్యమంత్రి కన్ను పడడం దారుణం ఉన్న యూనివర్సిటీలను



డెవలప్మెంట్ చేయకపోగా భవిష్యత్తు తరాల విద్యార్థులకు భరోసాను కోల్పోయే విధంగా ముఖ్యమంత్రి తీరుపై ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఉన్న భూములను కార్పోరేట్ వ్యవస్థకు లీజుకు ఇవ్వడం కోసం ప్రయత్నాలు చేస్తున్న తీరు దారుణం విద్య వ్యవస్థను ఎప్పటికప్పుడు భ్రష్టు పట్టించే విధంగా ప్రవర్తించే తీరు విద్యార్థులకు అనేక ఇబ్బందుల పాలు చేస్తుంది. ఎంతోమంది ఉన్నతమైనటువంటి యువతను తయారు చేసినటువంటి సెంట్రల్ యూనివర్సిటీ ఈరోజు పోలీసుల బనగాలతో నిండిపోయి విద్యార్థుల పైన పోలీసుల ఆధీనంలోకి యూనివర్సిటీ వెళ్లిపోయింది. కారణం ముఖ్యమంత్రి ఆదేశాలు తక్షణమే పోలీసు బలగాలను వెనకకు వెళ్లాల్సిందిగా అదేవిధంగా కార్పొరేట్ వ్యవస్థకు లీజుకు ఇవ్వాలనుకున్నటువంటి ముఖ్యమంత్రి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లీజుకు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని అదేవిధంగా హెచ్ సి యు భూములను తక్షణమే యూనివర్సిటీ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించాలని, అప్పుడే భవిష్యత్తులో యూనివర్సిటీ భూములకు ఎలాంటి ఇబ్బందులు రావని ఐ సా గా రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థుల భవిష్యత్తు భవిష్యత్తు తరాల యొక్క భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని యూనివర్సిటీ భూములలో లీజుకిచ్చే ఆలోచన మానుకోవాలని లేదంటే తక్షణమే ఉధృతమైన ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని అరెస్టు అయినా మలిశెట్టి సత్యనారాయణ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి, ఎడ్ల గోపాల్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తాండూర్ మండల సహాయ కార్యదర్శి, పట్టి శంకర్ సిపిఐ మాదారం టౌన్ కార్యదర్శి లను విడుదల చేయాలని అన్నారు.

### అనుమతులు లేకుండా కల్లు కాంపౌండ్స్ నిర్వహించే వారిపై కేసులు నమోదు-రూరల్ సీఐ కే ఫణిధర్

**అదిలాబాద్,ఏప్రిల్'1,సూర్యమేజర్ న్యూస్:** ప్రభుత్వ అనుమతులు లేకుండా కల్లు కాంపౌండ్స్ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు




తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మంగళవారం రూరల్ సర్కిల్ పరిధిలో మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని బట్టి సావర్గం కల్లు కాంపౌండ్ నిర్వహిస్తున్న నాగరాజుగౌడ్ పై మావల పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేశామని, యాపలగూడ గ్రామంలో విడిసి కి డబ్బులు చెల్లించి ప్రభుత్వ అనుమతి లేకుండా లైసెన్స్ లేకుండా కల్లు కాంపౌండ్ నిర్వహిస్తున్న దినేష్ గౌడ్ పై వీడీసీపై కేసు నమోదు చేశామని రూరల్ సీఐ కె ఫణిందర్ తెలిపారు. తంతోలి, బంగారిగూడ, బృందావన్ కాలనీ,చిట్యాల బోరి గ్రామంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కల్లు కాంపౌండ్లపై నాలుగు ఎక్సైజ్ కేసులు నమోదు చేసి ఎక్సైజ్ శాఖకు అందజేయడం జరిగిందని, అనుమతులు లేకుండా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి కల్లు కాంపౌండ్లు నిర్వహించినా, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, వీడిసి వారిపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీలను అన్ని రకాలుగా

# అభివృద్ధి చేస్తాం

**,,,,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**అదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్:**

ఆదివాసీలను అన్ని రకాలుగా అభివృద్ధి చెందించాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం ఉట్నూర్‌లో ఆదివాసులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసులకు సంబంధించిన తొమ్మిది తెగల నాయకులు,పెద్దలు,రాయి సెంటర్ నిర్వాహకులు, ఆదివాసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గతంలో పనిచేసిన పోలీసు ఉన్నతాధికారులు జిల్లా యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను తెలియజేశారని, ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేక గుర్తింపుని కలిగి ఉన్నాయని, అవి తనకెంతో ఇష్టమని పేర్కొన్నారు.ఆదివాసిసంస్కృతిసాంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రజలు ఉన్నత లక్ష్యాలను




సాధించాలని జిల్లా ఎస్పీ అన్నారు.తమ 9 తెగల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే విధంగా ఎదగాలని కోరారు.ఆదివాసీ నాయకులు తెలిపిన సమస్యలను తనకు సాధ్యమైనంత వరకు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని, ఆదివాసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళా నిర్వహిస్తామని, యువత ఉద్యోగాలు చేసే విధంగా నాయకులు తల్లిదండ్రులప్రోత్సహించాలని అన్నారు. చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామాన జిల్లా పోలీసు యంత్రాంగంతో పోలీసు మీకోసం కార్యక్రమాలను నిర్వహించి చైతన్య పరుస్తామని, గంజాయి మాదకద్రవ్యాల బారిన పడకుండా దళారుల ద్వారా మోసపోకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఆదివాసి నాయకులు తెలిపిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని పలువురు నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ , ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుడు గోడం గణేష్, జిల్లా మేడి మెస్రం దుర్గు పటేల్,మెస్రం మనోహర్, మెస్రం వెంకటరావు కెస్లాపూర్ ఆలయ పీఠాధిపతి ఆదివాసి సార్ మేడిలు, పటేల్, 9 తేగల నాయకులు, పెద్దలు, ఉట్నూర్ సీఐ జి మొగిలి, జైనథ్ సిఐ డి సాయినాథ్, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్సైలు మనోహర్, సునీల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఆరోగ్య పాఠశాల సిబ్బందిని

# సన్మానించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ,ఏప్రిల్ 01,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా వైవిధ్య ఆలోచనతో ఆరోగ్య పాఠశాల ప్రత్యేక కార్యక్రమానికి ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి స్కోచ్ అవార్డ్



దక్కింది. ఈ సందర్భంలో ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి అవార్డు వచ్చేలా పనిచేసిన డి ఈ ఓ ప్రణీత, ఆరోగ్య పాఠశాల జిల్లా సంధాన కర్త అజయ్, జిల్లా వైద్యాధికారి నరేంద్ర రాథోడ్ ,డాక్టర్ వంశీ ,డాక్టర్ శ్రీధర్, అదేవిధంగా మిల్కా జిల్లా సంక్షేమ అధికారి అంతే కాకుండా రిసోర్స్ పర్సన్ గా పనిచేసిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి అశోక్ ప్రత్యూష సత్యనారాయణ పోచ రెడ్డి సిల్వేరి రాములు వేణు, ప్రతాప్, రాహుల్ రాథోడ్‌లకు కలెక్టర్ సన్మానం చేశారు. ఇంతే ఉత్సాహంతో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని 2025 -26 విద్యా సంవత్సరంలో జూలై మాసం నుండి డిసెంబర్ వరకు కూడా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. దానికై తగు చర్యలు చేపట్టాల్సిందిగా అందరినీ కోరారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**కడెం,ఏప్రిల్ 1, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణం ద్వారా తెల్ల రేషన్ కార్డు వినియోగదారులకు ఉచిత సన్నబియ్యము 6 కిలోల చొప్పున పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు,



కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశానుసారం ప్రారంభించబడినది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండగను పురస్కరించుకుని లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమన్నీ చేపట్టడం జరిగింది అని, రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ అధ్యక్షులు కే రాజేశ్వర్ రేషన్ డీలర్ అజీజ్ గ్రామంలోని విడిసి అధ్యక్షులు ఎస్ కె హైమద్ , దుర్గం రాజేష్,ఆరిఫ్ , యువజన సంఘులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 01, సూర్య మేజర్ న్యూస్**

చెన్నూరు శాసనసభ్యులు వివేక్ స్వామి ఆదేశాల మేరకు స్థానిక రామకృష్ణపూర్ పట్టణంలోని శివాజీ నగర్,జ్యోతి నగర్, అమరవాది రేషన్ పంపిణీ దుకాణాలయందు మంగళవారం రేషన్ కార్డుదారులకు



సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడమైనది. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్క రేషన్ కార్డుదారులు వినియోగించుకోవలసిందిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఉగాది, రంజాన్ పండుగల శుభసందర్భంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రారంభించటం జరిగిందని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం గొప్ప ఆశయంతో కూడినదని,రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేయటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, గాండ్ల సమ్మన్న, మహంకాళి శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, గోపు రాజం, పుల్లూరి కళ్యాణ్, కనకరాజు, మెట్ట సుధాకర్, బత్తుల వేణు, మాస్కం సంపత్, సంఘ తిరుపతి, సంఘ రవి, ఉప్పులేటి సురేష్, బోనగిరి రవీందర్, రామ్ సాయి, ములుపొజు భాస్కర్ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### రోడ్డుకు అడ్డుగా ఉన్న

# కరెంటు తీగలను తొలగించాలి

**సోన్, ఏప్రిల్ 1 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్ గ్రామంలో గల యోగేశ్వర్ కాలనీలో రోడ్డుకు అడ్డుగా కొద్ది ఎత్తులోనే వాహనాలకు తగిలేటట్లు విద్యుత్ తీగలు ఉన్నాయని గ్రామస్తులు, కాలనీవాసులు వాపోతున్నారు. గత చాలా రోజుల నుండి ఆ విద్యుత్ తీగలు అలాగే ఉన్నాయని, పలుమార్లు విద్యుత్ అధికారులకు తెలియజేసిన ఆ సమస్యను పట్టించుకోవడంలేదని, చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు తెలిపారు. ప్రతిరోజు వ్యవసాయ పనులకు, ట్రాక్టర్లు, వరి, మొక్కజొన్న తీసుకెళ్లే లారీలకు, హార్వెస్టర్ లకు తగిలేటట్లు ఉన్నాయని, అటువైపు ఉన్న వ్యవసాయదారులు పొలాలలోకి వెళ్లడానికి, ఊరి చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సమస్యను గుర్తించి విద్యుత్ అధికారులు రోడ్డుకు అడ్డుగా ఉన్న వైర్లను తొలగించి గ్రామస్తులకు, రైతులకు సహకరించాలని తెలిపారు.

## రేషన్ దుకాణాల్లో నాణ్యమైన సన్నబియ్యం పంపిణి
### - కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**మందమర్రి, ఏప్రిల్ 1, సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించి సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం పట్టణంలోని అంగడి బజార్ ఏరియాలో ఉచిత సన్న బియ్యం పథకాన్ని రేషన్ షాప్‌ల ద్వార ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొతుకు సుదర్శన్ పట్టణ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభపరిణామని అన్నారు. పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఎంతోమంది సీఎంలు వచ్చి పోయారు కానీ ఏ సీఎం కూడా సన్నబియ్యం ఇవ్వలేదని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పి మాట నిలుపుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు జరిగిందని, నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, పుల్లూరి లక్ష్మణ్, గడ్డం రజిని, మంకు రమేష్, నెరవేట్ల శ్రీనివాస్, మంద తిరుమల్ రెడ్డి, ఎండి సుకూర్, జమీల్, రాజు, రాచర్ల రవి, బుర్ర ఆంజనేయులు, సోతుకు ఉదయ్, సట్ల సంతోష్, రాచర్ల గణేష్, రాయబారపు కిరణ్, మాయ తిరుపతి, బండి శంకర్, వీరన్న, నరసయ్య రావుల శ్రీనివాస్, రాజయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**దస్తురాబాద్ ,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని బుట్టాపూర్ గ్రామంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్న



బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమల చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో లక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు

**మందమర్రి, ఏప్రిల్ 1, సూర్య మేజర్ న్యూస్.**

2025-26 ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏరియాలోని జిఎం కార్యాలయంలో సిరి సంపదలు కురిపించే లక్ష్మి దేవికి ఏరియా జిఎం దేవేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో సిరుల తల్లి లక్ష్మి దేవికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఫైనాన్స్ ఆర్వీఎస్ఆర్కె ప్రసాద్ ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సైలేంద్ర సత్యనారాయణ, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ సిబ్బంది జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తిర్యాణిలో ఎద్దుల బండి పోటీలు

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలో ఉగాదిని పురస్కరించుకొని ఎద్దుల బండి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాతో పాటు మంచిర్యాల జిల్లా చెన్నూరు మందమర్రి నుండి హౌత్సాహికులు ఎద్దుల బండితో పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలను



మంచిర్యాల జిల్లాకు చెందిన మోత్కూరి శ్రీనివాస్ కు సంబంధించిన ఎద్దులు మొదటి బహుమతి సాధించగా, మంచిర్యాల జిల్లా గుడి పేటకు చెందిన శ్రీకాంత్ ఎద్దులు ద్వితీయ స్థానాన్ని సాధించాయి. ఏదుల రాజశేఖర్ మందమర్రి కి చెందిన ఎద్దులు తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్దే విజయ్, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు గుండం సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చుంచు బాబురావు, బుద్దే చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరె కులస్తులను సెంట్రల్ ఓబీసీలో చేర్చాలి
### - సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి


**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

కొత్త ఢిల్లీలో మంగళవారం రాజ్యసభ సభ్యులు మరియు భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డా.లక్ష్మణ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఆరె కులస్తులు పెద్ద ఎత్తున ఉన్నారని, వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ(డి)గా గుర్తిస్తుందని, జాతీయ ఓబీసీ లిస్టులో వారి పేరు లేకపోవడంతో జాతీయ విద్యా ఉపాధి సంస్థల్లో వారికి అవకాశాలు దొరకడం లేదని తెలిపారు.సానుకూలంగా స్పందించిన డా.లక్ష్మణ్ జాతీయ వెనకబడిన తరగతుల కమిషన్ ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరిగిందని, కేంద్ర కేబినెట్ అప్రూవల్‌తో ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు.

## జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగి గ్రూపు 1 లో స్టేట్ లో 161 వ ర్యాంకు సాధించిన అనిల్ కుమార్

**జన్నారం, ఏప్రిల్ 01, సూర్య మేజర్ న్యూస్ :**

కష్టమైనా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగడానికి అవకాశం ఉంటుందని పెద్దలు చెప్పిన మాటలు అక్షరాల నిరూపించుకొని పట్టు వీడని విక్రమార్కునిగా ఎదిగి ఏకంగా గ్రూప్ 1 లో స్టేట్ లో 161 ర్యాంకు సాధించి మండలానికి పేరు ప్రతిష్టలు సంపాదించారు జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలోగల గాంధీనగర్ కాలనీకి చెందిన నగురు అనిల్ కుమార్. కీర్తిశేషులు నగురు హరిదాస్ భాగ్యలక్ష్మి లా దంపతులకు ముగ్గురు కుమారులు. హరిదాస్ ఆర్టీసీలో డ్రైవర్ గా కొనసాగుతూ కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. భర్త మృతి చెందినప్పటికీ మొక్కవోని ధైర్యంతో భార్య భాగ్యలక్ష్మి ముగ్గురు కుమారులకు ఎలాంటి లోటు లేకుండా చదివిస్తూ కుటుంబాన్ని నెట్టుకు వచ్చింది. ఇంటికి పెద్ద కుమారుడు నగురు అరుణ్ కొన్ని సంవత్సరాల పాటు ఓ వ్యాపారి వద్ద చిన్నపాటి ఉద్యోగం చేస్తూ కాలం వెళ్ళదీస్తూ వచ్చారు. ఇటీవల తండ్రి హరిదాస్ ఆర్టీసీ డ్రైవర్‌గా కొనసాగి మృతి చెందడంతో తండ్రి స్థానాన్ని పెద్ద కుమారుడు అరుణ్ కుమార్ ప్రస్తుతం ఆర్టీసీలో కండక్టర్‌గా చేరారు. ఇతని కన్నా ముందే ద్వితీయ కుమారుడు నగురు అజయ్ కుమార్ ట్రాన్స్ కో సబ్ ఇంజనీర్‌గా విధులను నిర్వహిస్తున్నాడు. ముచ్చటగా మూడవ కుమారుడు అనిల్ కుమార్ సైతం ముచ్చటగా మూడో ఉద్యోగం సాధించడంతో కుటుంబంలో హర్షాతిరేఖాలు వెల్లువెత్తాయి. అనిల్ కుమార్ పదవ తరగతి జన్నారంలోని శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాలలో, అలాగే కరీంనగర్ లోని సివి రామన్ కాలేజీలో ఇంటర్మీడియట్, హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ చదివారు. అనంతరం క్యాంపస్ ప్లేస్ మెంట్ సాఫ్ట్ వేరుగా చేస్తూ గ్రూప్ ఫోర్‌లో ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు.అలాగే గ్రూప్ 3లో సైతం 862 ర్యాంకుతో పాటు గ్రూప్ 2 లో 382 ర్యాంకు సాధించారు. అనంతరం గ్రూప్ 1లో సెట్ లో 161 ర్యాంకు, ఎంఇఎం 182 ర్యాంకు సాధించడంతో కుటుంబంతో పాటు మేదరి కులంలో ఆనందభాష్పాలు వెల్లువెత్తాయి. అనిల్ కుమార్ ను మేదరి కుల సంఘం నాయకులు అభినందించారు.



## న్యాయం కోసం పోరాడే సిపిఎం నాయకుల ముందస్తు అరెస్టులు

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఈరోజు సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా హైదరాబాద్ వెళ్లకుండా కాగజ్ నగర్ పోలీసులు ముందస్తుగా సిపిఎం పార్టీ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ ను అరెస్టు చేయడం సిగ్గుచేటుగా ఉందని ప్రభుత్వం ప్రజా సమస్య లు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని,యూనివర్సిటీ భూములు యూనివర్సిటీకి ఉండాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందనీ. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా చేస్తున్న అరెస్టులను ఖండిస్తున్నాం అని అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని,ఉద్యమాలు మరింత ఉవ్వెత్తున లేస్తాయని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ముంజం ఆనంద్ కుమార్ హెచ్చరించారు.

## అనాధ పిల్లలకు జనభవిత ట్రస్టు రక్ష

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 01, సూర్య మేజర్ న్యూస్**

జనభవిత ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధ పిల్లల రక్షగా అండగా ఉంటుందని ట్రస్ట్ ప్రెసిడెంట్ డోంగ్రే సురేష్ అన్నారు. చింతలమానేపల్లి మండలంలోని రుద్ర పూర్ గ్రామానికి చెందిన ఎన్నం సోని ఒక్క నెల క్రితం టీబీ వ్యాధి భారిన పడి మృతి చెందారు. వీరికి ఇద్దరు పిల్లలు అభి, నందిని అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో ఉంటూ అభి- ఎల్ కే జీ, నందిని అరో తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. ఐతే తల్లిదండ్రులు కోల్పోయి ఇద్దరు పిల్లలు అనాధగా మారిన ఈ విషయం తెలుసుకున్న జన భవిత ట్రస్ట్ సభ్యులు మంగళవారం అనాధ పిల్లలు అమ్మమ్మ ఇంట్లోకి వెళ్లి పరామర్శించారు. వాళ్ల ఇద్దరికీ విద్యా పరంగా ఉన్నత చదువులు చదవడానికి సహకారం చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ఉన్నత అధికారులతో ఈ విషయాన్ని సంప్రదించి తగు న్యాయం చేస్తామనారు. ఈ ట్రస్ట్ అనాధ పిల్లలకే కాకుండా నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందని విద్యా, ఆరోగ్య, ఆర్థిక సాధికారిత అనే అంశాల మీద పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జన భవిత ట్రస్ట్ సభ్యులు కుమ్మరి శ్రీనివాస్,దుర్గం విజయ్ కుమార్, జంగప్ప మహేందర్, డోంగ్రే సృజన్ ,పెరుగు వందన తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా బయలుదేరిన సేవాలాల్ భక్తులు

**గుడిహత్నూర్ ఏప్రిల్ 01 మేజర్ సూర్య న్యూస్:**

నలభై ఒక రోజుల పాటు కఠోర దీక్షను పాటించి దివ్యదర్శనర్థం పొరదేవికి కాలినడకన వెళ్తున్న భక్తులకు మంగళవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ రవి నాయక్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ముందుగా దీక్ష గురు ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా దీక్షలు చేపట్టి దైవ దర్శనానికి వెళ్తున్న భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులకు అన్నదానం నిర్వహించిన మాజీ సర్పంచ్ రవి నాయక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆడే ప్రేమ్ ధర్మ ప్రచారక్ మాజీ జీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుమల్ గౌడ్ మాజీ ఎంపీపీ జాధవ్ భీంరావ్ నాయక్ మాజీ సర్పంచులు జాధవ్ రమేష్ గుణవంత్ ప్రతాప్ గజనంద్ సుశీల్ కుమార్ నాయకులు దేవేందర్ రెడ్డి రవీందర్ రెడ్డి రాథోడ్ సురేందర్ ప్రతాప్ భూమన్న దోమకొండ సుధాకర్ ప్రశాంత్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

## డి ఈ ఓ ప్రణితకు ఆత్మీయ వీడ్కోలు పలికిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ఏప్రిల్ 1,సూర్య మేజర్ న్యూస్**

విద్యాశాఖ అధికారిణి ప్రణితకు ఘనంగా పదవీ విరమణ శుభాకాంక్షలు, ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా అధికారులు 31మార్చ్ 2025న పదవీ విరమణ పొందిన జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీత కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం 01ఏప్రిల్ 2025 న మంగళవారం కేసీబీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ వినోద్ కుమార్, నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు , జనగామ జిల్లా విద్యాశాఖాధికారి ఏడి దర్శనం భోజన్న, మాజీ బోద్ శాసనసభ్యులు రాథోడ్ బాపురావు , జిల్లా అధికారులు ఎస్సీ సంక్షేమ అధికారిణి సునీత డీపీఆర్ఓ తిరుమల, ఐసిడిఎస్ అధికారిని మిల్కా జిల్లాలోని ఎంఈఓ లు ప్రధానోపాధ్యాయులు , వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు అంతకుముందు జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారిణి ప్రణితను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రతీ ఉద్యోగికి తప్పనిసరి అని గత మూడున్నర సంవత్సరాలుగా విద్యాశాఖలో సేవలందించి అందరి మన్ననలను పొందారని, వారి సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు అనంతరం సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు వారి అనుభవాలను పంచుకున్నారు . శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని అన్నారు.